పసుపుకొమ్ములతో అన్నపూర్ణాదేవికి అలంకారం



రాయదుర్గం: గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో అన్నపూర్ణాదేవికి పసుపు కొమ్ములతో తయారు చేసిన దండలతో శుక్రవారం ప్రత్యేక అలంకారం చేశారు. 27 కిలోల పసుపు కొమ్ములను తీసుకొని వాటిని దండలు కుచ్చి అమ్మవారికి అలంకారం చేయడం విశేషం. ఆలయంలో వారాహి నవ రాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అంతేకాకుండా ఆలయంలో గణపతి, కాశీవిశ్వేశ్వర స్వామి, షిర్డీసాయిబాబా, ఆంజనేయస్వామి, ఇతర దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, అలంకారం చేశారు. ఆలయ అర్చకులు, ఆలయ మేనేజింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి అమ్మవారిని దర్శించుకున్నారు.

శాంతిసరోవర్‌లో 'సండే ఈవినింగ్ టాక్'

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం 'సండే ఈవినింగ్ టాక్'కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఈ కార్యక్రమాన్ని సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా 'యాక్టివిటీస్ ఫిల్డ్ విత్ ఫన్, వాల్యూస్ అండ్ లెర్నింగ్'పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ యోగా డేపై క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు, అంతేకాకుండా మెడిటేసన్, పాటలు పాడే, నేర్చుకునే కార్యక్రమం, ఇతర రకాల ఫన్ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 040-23001234లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

పటాన్‌చెరు టౌన్: కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12 వేలు, ఇన్సూరెన్స్ ఇస్తామని హామీ ఇచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా.. అమలు చేయలేదని ఇస్నాపూర్ ఆటోడ్రైవర్లు శుక్రవారం మాజీ మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిశారు. ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఆటో కార్మికుల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించి, తమకు ఇస్తామన్న జీవన భృతిని వెంటనే అమలు పరిచేలా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన హరీశ్‌రావు ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం తీర్చే దిశగా మీ పక్షాన పోరాడుతానని హామీ ఇచ్చారు.

ఎంఎస్ఎంఈ పాలసీని సమర్థవంతంగా అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్

మాదాపూర్: తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఎస్ఎంఈ పాలసీని సమర్థవంతంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ తెలిపారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ఎక్స్‌పో రెండో ఎడిషన్‌ను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా జయేశ్‌రంజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాలతో సహా పరిశ్రమల పూర్తి ఎకోసిస్టమ్ ఈ ఎక్స్‌పోలో ప్రాతినిధ్యం వహించడం సంతోషంగా ఉందన్నారు. పలు స్టాళ్లను సందర్శించి ప్రదర్శకులతో మాట్లాడి తాజా ఉత్పత్తులను పరిశీలించారు. ఆధునిక పరిశ్రమలు స్టార్టప్ ఆధారంగా నడుస్తున్నాయన్నారు. ఎఫ్‌టీసీసీఐ వంటి సంస్థలు ముందుండి ఎంఎస్ఎంఈ పాలసీ అమలులో కీలకపాత్ర పోషించాలన్నారు. ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు డాక్టర్ సురేష్‌సింగాల్ మాట్లాడుతూ.. ఐఐటీఈఎక్స్-2025లో మొబిలిటి, రెన్యూబుల్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, స్మార్ట్‌టెక్, ప్యాకేజింగ్, కోల్డ్ స్టోరేజ్, మెషీన్‌టూల్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్ రంగాల్లో వినూత్న పరిష్కారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉచిత ప్రవేశం ప్రతిరోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ట్రూజన్ సోలార్ మేనేజింగ్ డైరెక్టర్ భవాని సురేష్ మాట్లాడుతూ..ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. పీఎం సూర్యఘర్ పథకం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలు, తెలంగాణలోని 30 వేల పాఠశాలలను సోలార్ విద్యుత్ మార్చాలని తెలిపారు. కొత్త కమర్షియల్ భవనాలలో కనీసం 20 శాతం సోలార్ ఆధారంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేటు లిమిటెడ్ సీఈఓ సత్యనారాయణ, ఎక్స్‌పో కన్వీనర్ విగ్నేష్‌గుప్తా, ఎఫ్‌టీసీసీఐ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ ఆర్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న జయేశ్‌రంజన్ తదితరులు

'ఎస్కీ' క్యాంపస్‌ను మామిడి వనంలా మారుస్తాం



మామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన దృశ్యం

రాయదుర్గం: ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా క్యాంపస్‌ను మామిడి వనంలా మారుస్తామని 'ఎస్కీ'డైరెక్టర్ డాక్టర్ రామేశ్వరరావు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని 'ఎస్కీ'క్యాంపస్‌లో మామిడి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మా క్యాంపస్‌లో అనేక రకాల చెట్లు, పచ్చదనం ఉన్నప్పటికీ మామిడి చెట్లు లేవని గుర్తించామన్నారు. దీంతో ప్రత్యేకంగా మామిడి మొక్కలను క్యాంపస్ అంతటా నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా మామిడిలోని కేసర్, దశేరి, బంగినపల్లి, అల్ఫోన్సో, నీలం, రత్నగిరి, హిమసాగర్ వంటి అరుదైన రకాల మామిడి మొక్కలను తెప్పించి నాటడం ఆరంభించామన్నారు. మా క్యాంపస్‌లో శిక్షణకు వచ్చిన ప్రతి వ్యక్తి మొక్క నాటేలా చూస్తామన్నారు. ఎస్కీ అధికారులు లక్ష్మీకాంతారావు, డాక్టర్ పి రాజారావు, శ్రీధర్‌బాబు, డాక్టర్ ఆర్ వెంకట్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ జ్యోతి, పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు, శిక్షణ కోసం వచ్చిన ఇంజినీర్లు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాలకు సూపర్ లగ్జరీ బస్సులు

మియాపూర్: ఆర్టీసీ మియాపూర్-1 డిపో పరిధిలో ఆంధ్రప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రాల సందర్శనకు ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు మేనేజర్ మోహన్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, ద్వారక తిరుమల, అన్నవరం, సింహాచలం, వైజాగ్, అరకు ఆలయాలకు ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో నాలుగు రోజుల పాటు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని తెలిపారు. ఈ బస్సులు మియాపూర్ నుంచి ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటలకు బయల్దేరి దర్శనాలనంతరం సోమవారం రాత్రి 10 గంటల వరకు మియాపూర్ డిపోకు చేరుకుంటుందని తెలిపారు. జూలై నెలలో 4, 11, 18, 25 తేదీల్లో బస్సులు నడపబడునని తెలిపారు.

తెలంగాణలో సందర్శన..

ఆర్టీసీ మియాపూర్-1 డిపో పరిధిలో తెలంగాణలోని పుణ్యక్షేత్రాల సందర్శనకు ప్రతి శని, ఆదివారాల్లో సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. తెలంగాణలోని స్వర్ణగిరి, యాదగిరిగుట్ట, శివాలయం, జైనమందిర్, భద్రకాళీ టెంపుల్, వెయ్యి స్తంభాలు, లక్నవరం, తాడువాయి సీసర్స్, మల్లూరు లక్ష్మీనరసింహా ఆలయం, మేడారం, రామప్ప ఆలయం రెండు రోజుల పాటు దర్శించుకునేందుకు సూపర్ లగ్జరీ బస్సులతో ప్రత్యేక టూర్ ప్యాకేజీ నడపడం జరుగుతుందని తెలిపారు. ఈ బస్సులు మియాపూర్ నుంచి ఉదయం 5 గంటలకు బయల్దేరి మరుసటి రోజు రాత్రి 10 గంటల వరకు మియాపూర్ డిపోకు చేరుకుంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్నీ వివరాలకు 76590 29882, 99592 26153 లలో సంప్రదించవచ్చు.

శేరిలింగంపల్లిలో కార్పొరేటర్ పర్యటన



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ పరిధి ఆదర్శనగర్, ప్రశాంత్‌నగర్, బాపూనగర్‌లలో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ శుక్రవారం పర్యటించారు. కాలనీవాసులు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నాగేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్య పరిష్కారమైన తర్వాతే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. సీసీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ భాస్కర్, నాయకులు సోందాస్, రవీందర్ గౌడ్, ఆదర్శనగర్ కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించండి

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు మండలం రుద్రారం గణేశ్ గడ్డ దేవాలయం వద్ద జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపడుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణంతో భక్తులకు కలిగే ఇబ్బందులను నివారించేందుకు దేవాలయం సమీపంలో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని రుద్రారం నాయకులు, గ్రామస్తులు మెదక్ ఎంపీ రఘునందన్ రావును కోరారు. ఈ మేరకు గ్రామస్తులు హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్‌రావు అక్కడ అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని స్థానిక నాయకులు ప్రజలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గచ్చిబౌలి: మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈ ఎస్.రంగారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు రాఘవేంద్ర కాలనీ ఎ,బి,సి,డి బ్లాక్‌లు, గోల్డెన్ తులిప్, కిమ్స్ హస్పిటల్, కియా షోరూమ్, భిక్షపతి నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

- మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గచ్చిబౌలి ఏఈ వెంకట్ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శ్రీరామ స్కూల్, చర్చ్ విలేజ్, ఎమ్రాల్డ్ గార్డెన్, సుమధుర, ఏపీహెచ్‌బీ కాలనీ, జేవీ కాలనీ, లీ మెరీడియన్ హోటల్, జయభేరీ ఎన్‌క్లేవ్, ఓల్డ్ గచ్చిబౌలి, కాలోజీ చౌరస్తా, అలయ్ బలయ్ చౌరస్తా, ఖాజాగూడ, ఏసీ అట్లాంటిక్ అపార్ట్‌మెంట్స్, వీకర్ సెక్షన్, ఓక్రిడ్జీ స్కూల్, అంబికా సూపర్‌మార్కెట్, పెద్దమ్మ టెంపుల్, బీఎస్ చౌరస్తా, వెంకటేశ్వర స్వామి టెంపుల్, వినాయక్ నగర్‌లో అంతరాయం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గౌలిదొడ్డి విలేజ్, అపర్ణ షిగ్రిల్లా, కేశవ్‌నగర్, జయభేరీ, జర్నలిస్ట్ కాలనీ, 60 యార్డ్స్, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, జీపీఆర్ఏ క్వార్టర్స్, యూకో బ్యాంక్ లేన్, గ్రీన్ ల్యాండ్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

బాపూనగర్ ఫీడర్ పరిధిలో..

శేరిలింగంపల్లి: విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను శనివారం నిలిపివేయనున్నట్లు నల్లగండ్ల ఏఈ వెంకట్‌నారాయణరెడ్డి తెలిపారు. 11 కేవీ బాపూనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు బాపూనగర్, గోపీనగర్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. 11 కేవీ సాయిరాం నగర్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల వరకు సాయిరాం నగర్ కాలనీ, డైమండ్ హైట్స్ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. 11 కేవీ నల్లగండ్ల హుడా కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నల్లగండ్ల హుడా కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. 11 కేవీ ఎపిస్టిమో గ్లోబల్ స్కూల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఎపిస్టిమో గ్లోబల్ స్కూల్ ఏరియా, సాధన స్కూల్, నల్లగండ్ల హుడా కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

తారానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

చందానగర్: తారానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శివకృష్ణప్రసాద్ పేర్కొన్నారు. తారానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు లింగంపల్లి, పోచమ్మ టెంపుల్, పీజేఆర్ స్టేడియం ఎదురుగా, శివాజీనగర్, తారానగర్ విలేజ్, రామాచారి స్కూల్ వెనకాల, తారానగర్ మజీద్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. రామాలయం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 02 నుంచి సాయంత్రం 05 గంటల వరకు హుడా ట్రేడ్ సెంటర్, ఓల్డ్ లింగంపల్లి, లింగంపల్లి సాయిబాబా టెంపుల్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

మయూరీనగర్ ఫీడర్ పరిధిలో..

మియాపూర్: మయూరీనగర్, రాంనరేష్ నగర్, ప్రశాంత్ నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రవిచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మయూరినగర్, ఎస్‌బీఐ బ్యాంకు రోడ్డు, ఓల్డేజ్ హోమ్, హైదర్ నగర్ విలేజ్, రాంనరేష్ నగర్, వెర్టెక్స్ ప్రెస్టేజ్, వెర్టెక్స్ ఫ్రీ విలేజ్, నియర్ వాటర్ వర్క్స్, మెట్రో స్టేషన్, మిత్ర హిల్స్, ప్రశాంత్‌నగర్, ఏఎస్‌రాజు నగర్, మయూరినగర్ పార్క్ టెంపుల్ క్లాంప్లెక్స్, ఆర్‌ఎల్ సిటీ రోడ్డు, ఓల్డేజ్ హోమ్, ఇందిరమ్మ కాలనీ ఫేస్-2, అదేవిధంగా 11:30 నుంచి 12 గంటల వరకు శ్రీ గార్డెన్స్, ఎస్ఎంఆర్ వినయ్ సిటీ, నడిగడ్డతాండ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.